Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 182 గురువారం 21-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

### తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# అగ్ర నేతల పోటాపోటీ ప్రచారం..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తుండగా, మరో ఎన్నికకు సిద్ధమయ్యారు ఓటర్లు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హీటెక్కిస్తోంది. ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం హోరెత్తుతోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ప్రచారానికి ఇంకా మూడు రోజులే గడువు ఉండడంతో అభ్యర్థుల తరపున కీలక నేతలు రంగంలోకి దిగారు.వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.



మొత్తం 52మంది అభ్యర్థులు బరిలో ఉండగా, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేషరెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గస్థాయిల్లో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించారు. మార్నింగ్ వాక్‌లు, సోషల్ మీడియా, టీవీ ఛానళ్లతో పాటు, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేశారు.ప్రచారానికి మూడు రోజులు గడువు మాత్రమే ఉండడంతో అభ్యర్థులతో పాటు వారి తరపున కీలక నేతలు కాంగ్రెస్ తరపున రాష్ట్ర మంత్రులు, బిజెపి తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, బీఆర్ఎస్ తరపున కేటీఆర్, హరీష్ రావు ఉమ్మడి జిల్లాల్లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. మరోవైపున తెరవెనక తమ బలం, బలగాన్ని ఉపయోగించి పట్టభద్రుల ఓట్లు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

**పాగా వేసేందుకు కాంగ్రెస్**

గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఈ స్థానంలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్నను పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఉమ్మడి జిల్లాల మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీతక్క తోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సదస్సులను నిర్వహించారు మేధావి వర్గం, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు మల్లన్నను గెలిపించాలని కోరుతున్నారు. ఈ ఎన్నికల్లోనూ గెలిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో తమ గెలుపు సులభమని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

**సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్**

%పట్టభద్రుల నియోజక వర్గం ఏర్పాటైనప్పటినుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కీలక నేతలను ఇన్ చార్జీలుగా పార్టీ అధిష్టానం నియమించింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ స్థానం నుంచి రెండు పర్యాయాలు పోటీచేయడంతో ఆయనకున్న విస్తృత సంబంధాలు, అనుభవం ఇక్కడ అభ్యర్థికి దోహదపడుతాయని భావిస్తున్నారు. ఈ సీటును దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

**పట్టభద్రుల్లోనూ బలమైన ఓటు బ్యాంకు కోసం బీజేపీ**

పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలవాలనే లక్ష్యంతో బీజేపీ అగ్రనేతలు ప్రచార పర్వంలోకి దిగారు. కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ నేత ఈటెల రాజేందర్ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడిందని, పార్లమెంటు ఎన్నికల్లో తమదే పైచేయిగా చెబుతున్న బీజేపీ.. పట్టభద్రుల ఆదరణ కూడా తమకే ఉందని నిరూపించే సంకల్పంతో కాషాయం నేతలు ప్రయత్నిస్తున్నారు. గ్రాడ్యుయేట్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు కిషన్‌రెడ్డి.. వరంగల్, యాదాద్రి జిల్లాలో ప్రచారం చేశారు. ప్రత్యర్థులకంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించాలనే పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం ాగిస్తున్నారు. ట్టభద్రులస్థానంలో తమ అభ్యర్థి ప్రేమేందర్‌ను గెలిపించాలని కోరుతున్నారు.

ఈ ఉపఎన్నిక మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో పోరు ఆసక్తికరంగా మారింది. పోలింగ్ తేదీ సమీపిస్తుందడంతో అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అయితే పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో చూడాలి..!

# తిరుమల స్వామివారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న రేవంత్ - స్వామివారికి మనవడి పుట్టు వెంట్రుకల సమర్పణ
- మంగళవారం రాత్రి తిరుమలలోనే బస చేసిన రేవంత్ రెడ్డి కుటుంబం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం శ్రీవారికి మనవడి పుట్టు వెంట్రుకలను సమర్పించారు. ఆ తర్వాత ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శనంలో రేవంత్ రెడ్డి తన భార్య, కూతురు, అల్లుడితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి దంపతులకు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. కాగా, శ్రీవారి దర్శనార్థం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారమే తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి నగర్ లోని రచన అతిథి గృహంలో రాత్రి బస చేశారు.

# ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకారి...

- వ్యాపిస్తే దేశాన్నే నాశనం చేస్తుంది: ప్రధాని మోదీ
- మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి ఇండియా కూటమి వ్యాధులని విమర్శ
- మోదీ 4 కోట్ల మంది పేదలకు ఇళ్లు ఇస్తే... వారు వాటిని గుంజుకుంటారని ఆరోపణ
- 60 ఏళ్లుగా ఏమీ చేయని వారు మోదీని నిలువరించేందుకు ఏకమయ్యారని ఆగ్రహం



ఢిల్లీ: విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకారి అని... అది వ్యాపిస్తే దేశాన్నే నాశనం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం యూపీలోని శ్రవస్థిలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ... విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయన్నారు. ఇవి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులన్నారు.మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇళ్ళు ఇచ్చారని, ఇప్పుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇళ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని విమర్శించారు. మోదీ ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకట్లోకి తీసుకువెళతాయన్నారు. బీజేపీ ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తే... విపక్షాలు మీ ఇంటి పంపుల నుంచి నీటిని తీసుకువెళతాయని హెచ్చరించారు. ప్రజల కోసం 60 ఏళ్లుగా ఏమీ చేయని వారు మోదీని నిలువరించేందుకు ఏకమయ్యారన్నారు. యూపీలో అదే పాత ఫ్లాప్ సినిమాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారసత్వ నేతలు బయలుదేరారని ఎద్దేవా చేశారు. కానీ వారి ప్రయత్నాలు ఫలించబోవన్నారు.

# దొడ్డు వడ్లు కొనేందుకు కేంద్రం సిద్ధం...

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమిటి?: కిషన్ రెడ్డి

- కాంగ్రెస్ నేతలు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శ
- డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మొదట చెప్పి... ఇప్పుడు పంద్రాగస్ట్ అంటున్నారని మండిపాటు
- వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి... ఇప్పుడు సన్న వడ్లకే అంటున్నారని ఆగ్రహం



హైదరాబాద్: దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని... అలాంటప్పుడు వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు.డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి... ఆ తర్వాత పంద్రాగస్ట్ అంటున్నారని మండిపడ్డారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని... కానీ సన్నరకం వడ్లకే అని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తార న్నారు. చాలా తక్కువమంది రైతులే సన్న రకం పండిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు,


మిగతా 2లో


# గెలుస్తున్నాం : అమిత్ షా



కోల్ కతా: 'ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ లో ఎన్ డిఏ 300 సీట్లను దాటిందని నేను చెప్పగలను', కాంతి లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల ర్యాలీలో వెల్లడించిన అమిత్ షా బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ఇప్పటికే 310 మార్కును ఐదు విడతల పోలింగ్ లో దాటేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. కాంతి లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లడుతూ "ఎన్డిఏ పొజిషన్ ఏమిటో మీకు తెలుసుకోవాలనుందా? 310 పార్ అయింది" అని ఆయన చెప్పుకొచ్చారు.ాహుల్ గాంధీని విమర్శిస్తూ పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి ఆయన మనం భయపడేలా మాట్లాడుతున్నారు. పాకిస్థాన్ వద్ద అణు బాంబులున్నాయి జాగ్రత్త అంటూ బూచీ చూపుతున్నారు. మేము అణు బాంబులకు భయపడబోమని రాహుల్ కు చెబుతున్నాను. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్ అంతర్భాగం అన్న విషయాన్ని ఏ శక్తి ఆపలేదు" అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓడిపోతానేమో అన్నభయంతో రాష్ట్ర పోలీసు బలగాలని దుర్వినియోగం చేస్తోందని అమిత్ షా ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ అక్రమ చొరబాట్లను దేశంలోకి ప్రోత్సాహిస్తూ మరోవైపు పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం జాతీయ భద్రతన పణంగా పెట్టొద్దని అమిత్ షా , మమతా బెనర్జీని కోరారు.

# మంచి చేశాం.. చెప్పుకోలేకపోయాం అందుకే ఓడిపోయాం.. కెటిఆర్




హైదరాబాద్: తమ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యామన్నారు.. చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు . ఇప్పుడు ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు మాఫీ చేస్తామంటూ మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. .ఆరు నెలల కిందట రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందనేది జాగ్రత్తగా గమనించాలంటూ రాష్ట్ర యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు. అప్పటికి, ఇప్పటికి


మిగతా 2లో


# తమిళనాడులో కుండపోత వర్షాలు..

## పొంగిపొర్లుతున్న జలపాతాలు



తమిళనాడు: తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కన్యాకుమారి, టెన్‌కాశీ, కోయంబత్తూరు, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు నీట మునిగాయి.. ఇక, రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఊటీలోనూ కుండపోత వర్షం కురుస్తోంది.

# ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బును గ్యారెంటీలు, ఉచితాల పేరుతో వృథా చేస్తున్నారు: లక్ష్మణ్



హైదరాబాద్: ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను గ్యారెంటీలు, ఉచితాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తోందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో భువనగిరిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి వాయిదాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు.

# దొడ్డు వడ్లు కొనేందుకు కేంద్రం సిద్ధం...

# కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమిటి?: కిషన్ రెడ్డి

ప్రభుత్వానికి కేంద్రం అన్ని రకాలుగా అండగా ఉంటోందన్నారు. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించడానికి కేంద్రం ఒప్పందం కుదుర్చుకుందన్నారు.గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ధాన్యం తడిసినా... కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మార్కెట్ యార్డుల వద్ద అన్నదాతలు పడికాపులు కాస్తున్నారన్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని... పరిస్థితి ఇలాగే ఉంటే కొనేందుకు మరో 2 నెలలు పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బీజేపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి పంటకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే రూ.500 బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. రాష్ట్రంలో సన్న వరి తక్కువ మంది రైతులు వేస్తారన్నారు. యాసంగిలో 90 శాతం దొడ్డు రకం ధాన్యమే రైతులు పండిస్తారన్నారు. రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. ఇప్పుడేమో ఆగస్టు 15 లోగా చేస్తామని అంటున్నారని సీరియస్ అయ్యారు.డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. చాలా తక్కువ మంది రైతులే సన్న వడ్లు పండిస్తారని తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అన్ని రకాలుగా రాష్ట్ర రైతులకు అండగా ఉందన్నారు. రబీ కింద 75 లక్షల ధాన్యం సేకరించాలని ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు.గతంలో బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గాస్తున్నారన్నారు. నిన్న 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. ఇలాగే కొనసాగితే ధాన్యం కొనేందుకు మరో 2 నెలలు సమయం పడుతుందన్నారు. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సన్నవడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. దీంతో కిషన్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. దొడ్డు వడ్లను కొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటి? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి.. ఇప్పుడు మాట మార్చి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 80శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని.. దొడ్డు వడ్లను కొనుగోలు చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం అన్ని రకాలుగా రాష్ట్ర రైతులకు అండగా ఉందని చెప్పారు. రబీ కింద 75 లక్షల ధాన్యం సేకరించాలని ఒప్పందం కుదుర్చుకుందన్నారు. డిసెంబర్ 9నే రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడేమో ఆగస్టు 15లోగా చేస్తామని అంటున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బీజేపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి పంటకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే రూ.500 బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. రాష్ట్రంలో సన్న వరి తక్కువ మంది రైతులు వేస్తారన్నారు. యాసంగిలో 90 శాతం దొడ్డు రకం ధాన్యమే రైతులు పండిస్తారన్నారు. రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. ఇప్పుడేమో ఆగస్టు 15 లోగా చేస్తామని అంటున్నారని సీరియస్ అయ్యారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. చాలా తక్కువ మంది రైతులే సన్న వడ్లు పండిస్తారని తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అన్ని రకాలుగా రాష్ట్ర రైతులకు అండగా ఉందన్నారు. రబీ కింద 75 లక్షల ధాన్యం సేకరించాలని ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు.గతంలో బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.

ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గాస్తున్నారన్నారు. నిన్న 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. ఇలాగే కొనసాగితే ధాన్యం కొనేందుకు మరో 2 నెలలు సమయం పడుతుందన్నారు. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

# మంచి చేశాం..చెప్పుకోలేకపోయాం అందుకే ఓడిపోయాం.. కెటిఆర్



వచ్చిన మార్పులు చూడాలని చెప్పారు. ఆరు నెలల పాలనలోనే రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని గుర్తించాలని సూచించారు. 'రైతు భరోసా పేరుతో ఇస్తామన్న రూ. 15 వేలు ఇచ్చారా.. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. చేశారా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.తనకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. రైతు భరోసా 15 వేలు ఇస్తా.. భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికారు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని పేర్కొన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదని అన్నారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి.

ఒకసారి మోసపోతే అది మోసపోయిన వారి తప్పుకాదని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, రెండోసారి కూడా మోసపోతే మాత్రం తప్పు మోసపోయిన వారిదేనని తేల్చిచెప్పారు

**మానవత్వం పరిమళించిన వేళ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని తన ఎస్కార్ట్ కారులో హాస్పిటల్‌కు తరలించారు. వరంగల్ లేబర్ కాలనీ వద్ద అంజయ్య (55) ఆక్సిడెంట్‌కు గురై రోడ్డుపై కిందపడి ఉన్నాడు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార నిమిత్తం అటుగా నర్సంపేటకు వెళు_న్న కేటీఆర్ అతన్ని చూసి వెంటనే కారు దిగారు. తన కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ కారులో అత్యవసర చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించారు. సకాలంలో స్పందించి బాధితుడికి అండగా నిలిచిన కేటీఆర్‌ను పలువురు ప్రశంసించారు.ఒకసారి మోసపోతే అది మోసపోయిన వారి తప్పుకాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, రెండోసారి కూడా మోసపోతే మాత్రం తప్పు మోసపోయిన వారిదేనని తేల్చిచెప్పారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉద్దేశిస్తూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుల రుణాలను డిసెంబర్ 9నే మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగం ఆ హామీని అమాయకంగా నమ్మి ఓట్లేశారని, కాంగ్రెస్ సర్కారు మాత్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు.రైతు రుణమాఫీ విషయంలో ఒకసారి నమ్మినందుకు రైతాంగాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. ఇప్పుడు ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు మాఫీ చేస్తామంటూ మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ నమ్మితే మోసపోవడం తప్పదని, అప్పుడు తప్పు కాంగ్రెస్ వాళ్లది కాదు, వాళ్ల హామీలను నమ్మిన మనదేనని చెప్పారు.ఆరు నెలల కిందట రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందనేది జాగ్రత్తగా గమనించాలంటూ రాష్ట్ర యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు. అప్పటికి, ఇప్పటికి వచ్చిన మార్పులు చూడాలని చెప్పారు. ఆరు నెలల పాలనలోనే రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని గుర్తించాలని సూచించారు. 'రైతు భరోసా పేరుతో ఇస్తామన్న రూ. 15 వేలు ఇచ్చారా.. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. చేశారా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కేరళలో షాకింగ్ ఘటన.. 'బ్రెయిన్ ఈటింగ్ అమీబా'తో ఐదేళ్ల చిన్నారి మృత్యువాత!

- కేరళలోని మలప్పురం జిల్లాలో ఘటన కలుషిత నీరే కారణం
- ఇంటి సమీపంలోని చెరువులో స్నానం చేసిన బాధిత బాలిక
- ఆమె ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్లిన అమీబా
- మెదడుపై తీవ్ర ప్రభావం చూపించినట్టు గుర్తించిన వైద్యులు

కేరళ:కలుషిత నీటిలో స్వేచ్ఛగా జీవించే అమీబా వల్ల కలిగే అరుదైన మెదడు ఇన్ఫెక్షన్ 'అమీబిక్ మెనింగోఎన్సిఫాలిటీస్' (బ్రెయిన్ ఈటింగ్ అమీబా) వ్యాధితో కేరళకు చెందిన ఓ ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది. మూన్నియూర్ పంచాయతీకి చెందిన చిన్నారి కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్‌లో వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.బాధిత బాలిక మే 1న సమీపంలోని చెరువులో స్నానం చేసింది. దీంతో మే 10వ తేదీ నాటికి జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయని కుటుంబసభ్యులు తెలిపారు. కలుషితమైన ఆ నీటిలో స్వేచ్ఛగా జీవించే నాన్-పారాసిటిక్ అమీబా ఆమె ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్లి మెదడుపై తీవ్ర ప్రభావం చూపించినట్టు వైద్యులు గుర్తించారు. వ్యాధిని సకాలంలో కుటుంబ సభ్యులు గుర్తించకపోవడం, వైద్య చికిత్స అందించడంలో అప్పటికే ఆలస్యం కావడంతో బాలిక చనిపోయినట్లు వైద్య నిపుణులు వెల్లడించారు. పరాన్నజీవి కానటువంటి బ్యాక్టీరియా వర్గానికి చెందిన ఒక రకమైన అమీబాతో ఈ వ్యాధి వస్తుంది. కలుషితమైన నీటిలో జీవించే ఈ జీవి ముక్కు లేదా నోటిద్వారా శరీరంలోకి ప్రవేశించి మెదడును క్రమక్రమంగా పనిచేయకుండా చేస్తుంది. దీన్ని ఒకవిధంగా మెదడును తినేసే అమీబా (బ్రెయిన్ ఈటింగ్ అమీబా) గా పిలుస్తారు. ఈ వ్యాధి సోకినవారికి తొలుత తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు అవుతాయి. అలాంటి వారికి



వెంటనే వైద్యం అందించకపోతే బాధితులు చనిపోయే ప్రమాదం ఉంటుంది. కేరళలో గతంలో కూడా రెండుసార్లు ఇలాంటి కేసులు వెలుగు చూశాయి. 2017లో ఒకసారి, 2023లో మరోసారి ఈ కేసులు బయటపడ్డాయి.

# మళ్లీ విజృంభిస్తున్న కరోనా కొత్త వేరియంట్.. అక్కడ పెరుగుతున్న కేసులు.. లక్షణాలు ఏంటంటే!

కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. గతంలో చైనాలో మొదలైన ఈ వైరస్.. ప్రపంచ వ్యాప్తంగా అతలాకుతలం చేసింది. ఈ వైరస్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక కొందరు ఈ వైరస్ బారిన పడి కోలుకున్నా.. ఇప్పటికే వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూనే ఉన్నాయి. కోవిడ్ కట్టడికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో చర్యలు చేపట్టారు. ఆ తర్వాత కరోనా కట్టడిలోకి వచ్చింది. పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత మళ్లీ కొన్ని దేశాల్లో విబృంభిస్తోంది. ఇప్పుడు తాజాగా కోవిడ్-19 కొత్త తరంగం సింగపూర్‌లో కలకలం సృష్టించింది. అక్కడి ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం.. మే 5-11 మధ్య కోవిడ్ -19 రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

గత వారంతో పోలిస్తే ఈ సంఖ్య 25 వేల 900కి పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు మాస్క్‌లు ధరించి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక సలహా ఇచ్చింది. సింగపూర్ ఆరోగ్య మంత్రి ఓంగ్ యే కుంగ్ శనివారం మరోసారి మాస్క్‌లు ధరించాలని సూచించారు. గతంలో 181 కేసులు ఉండేవని, అది 250కి పెరిగిందని తెలిపారు. కోవిడ్-19 కేసులు ఒక్కసారిగా రెట్టింపయ్యాయి. సింగపూర్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో 500 మంది రోగులు ఉంటారు. వారికి చికిత్సను అందిస్తున్నారు. కోవిడ్-19 ఆధిపత్య వైవిధ్యాలు ఇప్పటికీ , దాని ఉప వేరియంట్‌లు పుట్టుకొస్తూనే ఉన్నాయి.

ఇందులోరియంట్లు ఉన్నాయి. ప్రస్తుతం, సింగపూర్‌లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ కేసులు 2 ఉన్నాయి. మే 3 నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ కేపీ.2ని వేరియంట్‌గా గుర్తించింది. కేపీ1, కేపీ2 ఇతర సర్క్యులేటింగ్ వేరియంట్‌ల కంటే ఎక్కువ అంటువ్యాధి లేదా మరింత తీవ్రమైన వ్యాధికి కారణమవుతాయని ప్రపంచవ్యాప్తంగా లేదా స్థానికంగా ప్రస్తుతం ఎటువంటి సూచన లేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.టీకాలు తీవ్రమైన వ్యాధుల నుండి ప్రజలను రక్షించడంలో సురక్షితమైనవి. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల కొద్దీ మోతాదులు ఇచ్చినట్లు పేర్కొంది. కోవిడ్ వ్యాక్సినేషన్‌తో దీర్ఘకాలిక భద్రతా సమస్యలు లేవని, టీకా వేసిన వెంటనే వ్యాక్సిన్‌లతో సహా అన్ని వ్యాక్సిన్‌ల ప్రతికూల ప్రభావాలను గమనించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపిందినిపుణుల అభిప్రాయం ప్రకారం, కరోనా ఇతర వేరియంట్‌ల కంట నిజంగా ప్రమాదకరమైనదా అని అర్థం చేసుకోవడానికి దీనిపై పరిశోధనలు జరుగుతున్నాయి. దానిలో కనిపించే స్పైక్ ప్రోటీన్ వేగంగా మారుతున్నందున దీని గురించి ఆందోళన ఉంది. అంటే, అది మానవ శరీరంలోకి ప్రవేశించి దాని స్వంత మార్పులు చేయగలదు. దీని కారణంగా ఈ వ్యాధి ప్రారంభంలో గుర్తించలేరు.

ఇది తరువాత వంటి తీవ్రమైన వ్యాధిగా మారుతుందని చెబుతున్నారు.2 అనేది కరోనా వైరస్ ప్రమాదకరమైన వైవిధ్యం. ఇది నేరుగా మానవ శ్వాసకోశంలో తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. అంతిమంగా ఊపిరితిత్తులలో చాలా కఫం ఉంటుంది.

రోగి సరిగ్గా శ్వాస తీసుకోలేడు. ఈ వ్యాధి ప్రారంభంలో గుర్తించలేరు. కానీ గుర్తించినప్పుడు వ్యక్తి తీవ్రమైన పరిస్థితికి చేరుకుంటాడు. ఇది మరింత ప్రమాదకరమైనది.

## తప్పుదోవ పట్టించేందుకు పూణె బాలుడి తండ్రి భలే ప్లాన్.. ఆటకట్టించిన పోలీసులు

- తాగిన మత్తులో తన పోర్షే కారుతో బైక్‌ను ఢీకొట్టిన పూణె బాలుడు
- ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల దుర్మరణం
- 15 గంటల్లోనే నిందితుడికి బెయిల్ ఇచ్చిన జువైనల్ బోర్డు
- బాలుడికి కారు ఇచ్చినందుకు తండ్రిపై కేసు నమోదు
- ఆ వెంటనే కార్లు మారుస్తూ పారిపోయే యత్నం
- శంభాజీనగర్‌లో నిందితుడి అరెస్ట్
- జువైనల్ బోర్డు తీర్పును ప్రశ్నించిన దేవేంద్ర ఫడ్నవీస్



మద్యం మత్తులో కారు నడిపి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల (24) మృతికి కారణమైన పూణె బాలుడి తండ్రి తప్పించుకునేందుకు చేసిన ప్రయత్నం వెలుగులోకి వచ్చింది. పసిగట్టిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపారు. బాలుడికి కారు ఇచ్చినందుకు తండ్రిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే పూణెకు చెందిన ఈ రియల్టర్ పరారయ్యాడు. పోలీసులను ఏమార్చేందుకు కారెక్కిన అతడు ముంబై పోనివ్వాలని డ్రైవర్‌కు చెప్పాడు. మరో డ్రైవర్‌కు తన కారిచ్చి గోవా వెళ్లాలని చెప్పాడు. ముంబై రోడ్డుపై ప్రయాణిస్తూ మధ్యలోనే కారు దిగిన నిందితుడు తన స్నేహితుడి కారులో ఛత్రపతి శంభాజీనగర్ (గతంలో ఔరంగాబాద్) బయలుదేరాడు. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు పలుకార్లు ఉపయోగించాడు. అంతేకాదు, పోలీసులు తనను ట్రాక్ చేయకుండా కొత్త సిమ్‌కార్డు ఉపయోగించాడు. రియల్టర్ తన స్నేహితుడి కారులో వెళ్తున్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు జీపీఎస్ ద్వారా కారును ట్రాక్ చేశారు. పూణె క్రైంబ్రాంచ్ పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ద్వారా నిందితుడు ప్రయాణిస్తున్న కారును గుర్తించారు. అతడు శంభాజీపూర్ చేరుకున్నాక అరెస్ట్ చేశారు. నేడు అతడిని కోర్టులో హాజరుపర్చనున్నారు. విలాసవంతమైన పోర్షే కారును తాగి డ్రైవ్ చేస్తూ ఇద్దరి మృతికి కారణమైన బాలుడికి 15 గంటల్లోనే జువైనల్ బోర్డు బెయిల్ మంజూరు చేయడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. అంతేకాదు, ఇద్దరిని చంపేసిన బాలుడిని రోడ్డు ప్రమాదాలపై 300 పదాలతో వ్యాసం రాయమని ఆదేశించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. 15 రోజులపాటు ట్రాఫిక్ పోలీసులతో కలిసి పనిచేయడమే కాకుండా తాగుడు అలవాటు మానుకునేందుకు కౌన్సెలింగ్ తీసుకోవాలని స్థానిక కోర్టు ఆదేశించింది. బాలుడు తాగి కారు నడిపి బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని మధ్యప్రదేశ్‌కు చెందిన అనీశ్ అవధియ, అశ్విని కోష్టాగా గుర్తించారు. ఐటీ ఇంజినీర్లు అయిన వారిద్దరూ బైక్‌పై వస్తుండగా బాలుడి కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**జువైనల్ బోర్డు తీర్పును తప్పుబట్టిన ఫడ్నవీస్**

తాగి కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన బాలుడికి 15 గంటల్లోనే జువైనల్ బోర్డు బెయిలు మంజూరు చేయడంపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ విస్మయం వ్యక్తం చేశారు. బాలుడిపై కోర్టు కరుణ చూపినట్టుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇద్దరి మరణానికి కారణమైన వ్యక్తికి ఇలాంటి తీర్పును బోర్డు ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. జువైనల్ జస్టిస్ బోర్డు ఆదేశాలపై సర్వత్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై తాము జిల్లా కోర్టులో సవాలు చేసినట్టు తెలిపారు.

## దుబాయ్ లాటరీలో భారతీయ మహిళకు జాక్‌పాట్..!

- రూ. 8.3 కోట్లు గెలుచుకున్న పంజాబ్‌కు చెందిన పాయల్
- పెళ్లిరోజు కానుకగా భర్త ఇచ్చిన నగదు బహుమతితో లాటరీ టికెట్ కొన్న పాయల్
- 12 ఏళ్లుగా దుబాయ్ లాటరీలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న భారతీయురాలు
- ఇప్పుడు లక్ కలిసి రావడంతో గ్రాండ్ ప్రైజ్‌మనీ సొంతం

**దుబాయ్:** దుబాయ్ డ్యూటీ ఫ్రీ మిలీనియం మిలియనీర్‌లో భారతీయ మహిళకు జాక్‌పాట్ తగిలింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో తాజాగా దుబాయ్ డ్యూటీ ఫ్రీ మిలీనియం మిలియనీర్ ప్రమోషన్ కోసం డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో భారతీయురాలు 1 మిలియన్ డాలర్లు(రూ. 8.3 కోట్లు) గెలుచుకున్నారు. పంజాబ్‌కు చెందిన పాయల్ ఈ జాక్‌పాట్ కొట్టారు. దీంతో ఆమె రాత్రికి రాత్రే కోటీశ్వరురాలయ్యారు. ఏప్రిల్‌లో పెళ్లిరోజు కానుకగా భర్త ఇచ్చిన నగదు బహుమతితో ఆమె ఆన్‌లైన్ ద్వారా లాటరీ టికెట్ కొనుగోలు చేశారు. అలా కొన్న లాటరీ టికెట్ పాయల్‌కు ఇప్పుడు అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఈ నెల 16న తీసిన డ్రాలో ఆమె కొనుగోలు చేసిన లాటరీ టికెట్ నం.3337కు జాక్‌పాట్ తగిలింది. దీంతో రూ. 8.3 కోట్ల భారీ ప్రైజ్‌మనీ ఆమె సొంతమైంది. కాగా, గత 12 ఏళ్లుగా ఆమె దుబాయి లాటరీలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారట. ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు భర్త, పిల్లల పేర్ల మీద క్రమం తప్పకుండా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్నట్లు పాయల్ తెలిపారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రెండు మూగజీవులు బలి






### -నాచార్ మాడుర్ లో

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే22:** తొర్రూర్ మండలంలోని నాచార్ మాడుర్ గ్రామంలో ఉదయం 6గంటల సమయంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు పాడి గేదలు వైర్లకు తాకి మృతి చెందడం జరిగింది.బాధితుని వివరాల ప్రకారం నాచర్ మాడూర్ గ్రామానికి చెందిన బంగారి సోమయ్య అనే వ్యక్తి తనకు ఉన్న రెండు పాడి గేదేలను మేతకోసం వ్యవసాయ భూముల వద్దకు తీసుకెళ్లగా వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ వైర్లు తెగిపడ విషయాన్ని గమనించలేదని గేదలు మేత మేస్తున్న క్రమంలో తేగిపడ్డ విద్యుత్ వైర్లు తాకి రెండు గేదలు అక్కడికక్కడే మృతిచెందగా గేదలు చూసిన రైతు కన్నీరు మున్నూరు అయి గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... వ్యవసాయ బావులకు సంబంధించిన విద్యుత్ మోటర్ నడిచేందుకుగాను విద్యుత్ స్తంభాలు వైర్లను సంబంధిత సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో నిర్మించి వెళ్ళారని ఆరోపించారు.ప్రజలు నివసించే ఇండ్ల ప్రాంతాల నుండి వ్యవసాయ బావులవద్దకు విద్యుత్ లైన్ వైర్లు తెగి వేయడం వలన ప్రమాదాలు మరిన్ని జరిగే అవకాశాలు ఉన్నాయని దీంతో విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు తెలిపిన పట్టించుకోలేదని వాపోయారు.సంబంధిత కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు రైతు బంగారి సోమయ్య పేర్కొన్నారు.పాడి గేదెలను పోషిస్తూ వాటి నుండి వచ్చే పాలు పెరుగును అమ్ముకుంటూ జీవిస్తున్నామని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని సుమారు రూ రెండు లక్షల కుపైగా నష్టం జరిగిందని ఈ నష్ట పరిహారాన్ని విద్యుత్ అధికారులు చెల్లించాలంటూ బాధితుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాలేరు నియోజకవర్గ నాయకులతో సమావేశం జయప్రదం చేయండి

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే22:** వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 23వ తేదీన గురువారం ఉదయం 10గంటలకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజక వర్గ ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్,మువ్వా విజయ బాబు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి తదితరులు హాజరు కానున్నారు.కావున పాలేరు నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సత్య కామదేను మరణం-మాల చెన్నయ్య జననం

### -దక్కని కళాకారులచే యక్షగాన ప్రదర్శన



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే22:** జంబూద్వీప జాంబవ వారసుల( హరిజనులు) ఆధ్వర్యంలో మండలంలోని చిన్ననాగారంలో ఆదిజాంబవ పురాణం దక్కని కళాకారులచే నిర్వహిస్తున్న యక్షగానం కొనసాగుతోంది.బుధవారం సత్య కామదేనుదే ను మరణం-మాల చెన్నయ్య జననం యక్షగానం ముత్యాలమ్మ తల్లి దేవస్థానం ఆవరణం లో కళాకారులు కర్నె వెంకటరాజు,కర్నె గోపాల్,జడల మల్లయ్య తదితరులు ప్రదర్శించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై చూశారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### -పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే22:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని యతీరాజరావు పార్క్ లో రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని బుదవారం వాకింగ్ చేస్తూ పట్టభద్రులను ఓటు అభ్యర్ధిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ...ప్రశ్నించే గొంతుక నిరుద్యోగ సమస్యలపై కొట్లాడే తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్ట సభలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్,కౌన్సిలర్ భూసాని రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన సిద్దార్ధ

### -కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

### -యువనేత నల్లమోతు సిద్ధార్థ,తిప్పన విజయసింహారెడ్డి



తొలి అక్షరం/మిర్యాలగూడ,మే22: మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గద్ద వెంకన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు, వారు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల వారికీ బీఆర్ఎస్ పార్టీ నుంచి 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కు మంజూరు అయ్యింది.అట్టి చెక్కును రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహరెడ్డి,సీనియర్ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారీ,యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి యువనేత నల్లమోతు సిద్దార్ధ,వెంకన్న కుటుంబీకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, రఘుమా రెడ్డి,తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.డి షోయబ్,షైక్ నాగుల్ బాబా,చోటు, గుండెబోయిన చందుయాదవ్,దోనేటి సైదులు, నల్లగంతుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### -విద్యావంతుడు,గోల్డ్ మెడలిస్టు రాకేష్ రెడ్డి

### -మాయమాటలతో పూటకో వేషం మార్చే మోసగాడు తీన్మార్ మల్లన్న

### -బహుజనులనే మోసం చేసే కుట్ర పట్టభద్రులు మల్లన్నను నమ్మొద్దు

### -ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చిన ప్రభుత్వం

### -తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ యువ నాయకుడు,మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్న



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే22:** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్న పట్టభద్రులను కోరారు. బుధవారం పిలకల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాయమాటలతో కాలం గడిపే తీన్మార్ మల్లన్న పట్టబద్రులు నమ్మొద్దని,ఆయన ఒక చీటర్ అని ఆవేదన వ్యక్తం చేశారు.బహుజన బిడ్డనని చెప్పుకుని మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ బహుజనులే మోసం చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న హామీలను నేటికి నెరవేర్చలేదని,ప్రశ్నించే గొంతుక అని పేరు చెప్పుకొని తిరుగుతున్న మోసాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఒకప్పుడు మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ అనే వ్యక్తికి బ్లాక్మెయిల్ దందాలకు పాల్పడి.నేడు కోట్ల రూపాయలు ఎక్కడ నుండి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఉన్నత విద్యావంతుడు,ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని చట్టసభలకు పంపించి,కేసీఆర్‌కు బలం చేకూర్చాలని కోరారు.పట్టబద్రులు అందరూ తొలి ప్రాధాన్యత ఓటు రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలన్నారు.

## తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే22:** వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కష్ట కాలంలో సామాన్య ప్రజలను, విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మాల్లన్న అని కొనియాడారు.తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఆగి ఉన్న కారు చిన్నారి ప్రాణాలను మింగేసింది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే22:** మణుగూరు మండలం సాంబాయిగూడెంలో ఈ విషాదం వెలుగు చూసింది. ఆడుకుంటూ వెళ్లి కారెక్కిన మూడేళ్ల చిన్నారి, కార్ డోర్స్ లాక్ అవడంతో మృతి చెందింది.కల్పిష అనే మూడేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులోకి ఎక్కింది. ఈ క్రమంలోనే డోర్స్ లాక్ అవడంతో చిన్నారి కారులోనే చిక్కుకుపోయింది. ఇంటి పక్కన ఆడుకుంటుందేమో అనుకున్న తల్లిదండ్రులు చిన్నారి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో కంగారుపడ్డారు. చుట్టూ పక్కల ప్రాంతాల్లో తల్లిదండ్రులు వెతికారు. అయితే ఫలితం లేకపోయింది. చివరికి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులో కనిపించింది కల్పిషా. వెంటనే కారు డోర్స్ ఓపెన్ చేసి చూడగా అప్పటికే తుదిశ్వాస విడిచింది చిన్నారి.అల్లారు ముద్దుగా పెంచుకున్న మూడేళ్ళ కూతురు విగతజీవిగా కనిపించడంతో ఆ తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాప ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సాయి లిఖితాలను ఓదార్చారు. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదవశాత్తూ మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి



**తొలి అక్షరం/పినపాక,మే22:** ట్రాక్టర్ బోల్తా పడి గుండాల మండలానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన తాడ్వాయి మండలంలో చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం దామరతోగు గ్రామానికి చెందిన మొక్కటి రోహిత్ (26) గత కొన్నేళ్లుగా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. దామరతోగు నుండి ఓనర్ అత్తగారింటికి మద్దులగూడెం వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కొడిశెల దాటినంక చెక్కల వొర్రె వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దానిపై ఉన్న మరో వ్యక్తి దునకడంతో ఆయన క్షేమంగా ఉన్నాడు. డ్రైవర్ తల పై ట్రాక్టర్ బలంగా పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా తిరుమలాయపాలెం మండలంలో విస్తృత ప్రచారం

### -పిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రియాజ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే22:** ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మేల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తిన్మార్ మల్లన్న కు నిరుద్యోగ యువతీ యువకులు పట్టుబద్రులు మీ అమూల్యమైన ఓటు వేసి తీన్మార్ మల్లన్నకు అఖండ విజయం చేకూర్చాలని మండల యువజన కాంగ్రెస్ నాయకులు మెట్టు రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం పిండిప్రోలు బీరోలు కొక్కిరేణి ఎర్రగడ్డ దమ్మాయిగూడెం తెట్టెలపాడు ఆయా గ్రామాల్లో పట్టుభద్రుల ఓటర్లను కలిసి గెలిపించుకుందామని పిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రియాజ్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్ట్ అయిన తీన్మార్ మల్లన్న అన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టిన తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల,పేద ప్రజల పక్షాన నిరంతరంగా పోరాడారనీ నిరుద్యోగులు ఎమ్మేల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసీ గెలిపించాలనీ ఆయన కోరారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ రియాజ్ ను తో శాలువా కప్పి బోకే అందించి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువజన నాయకులు మెట్టు రవీందర్,పిట్ట రమాదేవి,జల్ల సునీత,బొజ్జ నవ్య,గోపోజి నవీన్,గణేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డు లోని నల్లకుంటలో పర్యటించిన మున్సిపాలిటీ కమిషనర్ రాజయ్య



**తొలి అక్షరం/జడ్చర్ల,మే22:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు లోని నల్లకుంట ప్రాంతంలో మున్సిపాలిటీ కమిషనర్ రాజయ్య గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వార్డు లోని మురికి కాలువలను పరిశీలించి శానిటేషన్ సిబ్బందిని మురికి కాలువలను శుభ్రం చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ రాజయ్య ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న ఇళ్లలో నీరు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

## -ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి

**తొలి అక్షరం/పినపాక, మే 22:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం పినపాక మండలం లోని వివిధ గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీలలో 2 నుండి 5 నెలల వరకు జీతాలు పెండింగ్ ఉన్నాయని దీనివలన ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చెత్తా,చెదారం మధ్య దుర్గంధ వాసనల మధ్య తమ ఆరోగ్యాలను, ప్రాణాలను పణంగా పెట్టి చాలీ,చాలని వేతనాలతో పనిచేస్తూ, పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడుతున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సంబంధిత అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అసలే చాలీ,చాలని వేతనాలతో పని చేస్తున్న వారికి నెలల తరబడి జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి జీతాలు మొత్తం



చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయాలలో గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించటానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీ అమలు కోసం ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.వేతనాల చెల్లింపు పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# జూన్ 2న కెసిఆర్ ను ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి సర్కారు




తొలి అక్షరం/మిర్యాలగూడ,మే22:తెలంగాణ వచ్చిన పదిఏండ్ల కు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రేవంత్ సర్కారు కు ప్రభుత్వపరంగా ఇదే తొలి పండుగ.దీంతో ధూమ్ ధామ్ గా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.అవతరణ దినోత్సవాన్ని పరేడ్ గ్రౌండ్ లో పదివేల మందితో ఘనంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది.రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం రావడంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణంచింది.వేలాదిమంది ఉద్యమించి నా, ప్రధాన ఉద్యమకారు డిగా,తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేరు ఉంది.కాబట్టి తెలంగాణ అవ తరణ దినోత్సవం రోజు సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంపనున్నట్టు సమాచారం.

## మొదటి ప్రాధన్యత ఓటు ప్రశ్నించే గొంతుక వేసి గెలిపియండి

### -తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు భూక్య విజయ్ నాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే22:**వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధన్యత ఓటు తీన్మార్ మల్లన్న వేసి రాష్ట్రా ప్రజల గొంతుకగా చట్టసభల్లో పంపాలని అన్నారు.అందరిలా కాకుండా తను చెప్పినట్టుగానే సంపదంతా సర్కారుకు రాసిచ్చి రాజకీయాల్లోకి రావడం విశేషం.భారతదేశంలో మొట్ట మొదటగా తెలంగాణ రాష్ట్రంలో రైటూ రీ కాల్ తన మీదనే ఇప్లూమెంట్ చేసి రాజకీయాల్లోకి అడుగు పెడతావుండు అంటే తనకు ఓటేసిన ప్రజలు ఓటు వేయడమే కాకుండా వేసిన ఓటు వాపస్ (రీకాల్) తీస్కొనే హక్కును ప్రజలకు కల్పిస్తావుండు.అధే విధంగా తను కొన్ని వేలా పేద కుటుంబాలకు చెందిన చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ చేయించిండు. ఆదిలాబాద్ కు చెందిన పేద ముస్లీం ఆడబిడ్డలు వాళ్ళకు నివాసం లేక బాత్రూంలా జీవనం సాగిస్తాంటే వాళ్ళు మార్నింగ్ న్యూస్ లా ఆ బిడ్డలు చెప్తే వాళ్ళకు 40 రోజుల్లో ఇల్లు కట్టిస్తా అని మాట ఇస్తే మాట ఇచ్చినట్టు భరాబర్ 40 రోజుల్లో ఆ ముస్లీం ఆడబిడ్డలను ఇల్లు కట్టించి ఇచ్చిండు.తను ఏ అధికారం లేకున్న ఇంతా చేసిండంటే అదే అధికారం ఇస్తే మరింతా చేసి చూపిస్తడు.అందుకే పట్ట భద్రులా జర సోచాయించి మీ అమూల్యమైన ఓటు సీరియల్ నంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపియిర్రి.

## రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొలి అక్షరం/నర్సింహులపేట,మే22:**రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ అన్నారు.బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు జీలుగ,జనుము విత్తనాలు 60 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జీలుగ విత్తనాలు ఒక కింటాకి మొత్తం ధర రూ.9300లు సబ్సిడీ రూ.5580లు రైతు చెల్లించవలసిన ధర రూ.3720లని అన్నారు.జీలుగు విత్తనాలు 30 కిలోల సంచికి రూ.1116లు రైతు చెల్లించవలసి ఉంటుందని,జనుము విత్తనములకు ఒక్క కింటాకి రూ.9050లు సబ్సిడీ రూ.5430 లు రైతు చెల్లించవలసిన ధర రూ.3620లు అని తెలిపారు. జనుము విత్తనములు 40కేజిల సంచులు అందుబాటులో వున్నాయన్నారు.రైతు చెల్లించవలసిన ధర రూ.1448 లు కావున రైతు సోదరులు సబ్సిడీ విత్తనాలను వినియోగించుకోవాలన్నారు.కావలసిన రైతులు పట్టాదారు పాసు బుక్కు,ఆధార్ కార్డు తప్పనిసరిగా జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని కోరారు.

# హద్దుల్లేని శృంగారం! అందుకోసమే రేవ్

రేవ్ పార్టీ.. ఈ పేరు ఇప్పుడు ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో మారుమోగిపోతోంది. బెంగళూరు శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీపై పోలీసుల దాడి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు సినీతారలు, రాజకీయ ప్రముఖులు ఈ పార్టీలో పాల్గొన్నట్టు ప్రచారం జరుగుతుండమే దీనికి కారణం. అయితే.. రేవ్ పార్టీ అని వినడమే తప్ప చాలామందికి ఇందులో ఏం జరుగుతుందో తెలియదు. దీంతో అసలు రేవ్ పార్టీ అంటే ఏమిటి? ఎలా జరుపుకుంటారు? ఇది చట్ట విరుద్ధమా.. ఇందులో పాల్గొనడం నేరమా? ఈ కల్చర్ ఎక్కడినుండి వచ్చింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు రేవ్ పార్టీ అంటే ఎంటో చదివి తెలుసుకుందాం.

ఒక్కప్పటి ఇండియా వేరు%ా% ఇప్పుడున్న ఇండియా వేరు. సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన దేశంలో వెస్ట్రన్ కల్చర్ పెరిగిపోయింది. దేశం అభివృద్ధి చెందుతోంది%ా% ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి కాబట్టి కల్చర్‌లో తేడా వచ్చేసింది. ఇలా కాలంతో పాటు యువత బిహేవియర్ కూడా మారుతూ వస్తోంది. ఈ క్రమంలోనే పార్టీ కల్చర్‌కు అలవాటుపడ్డ యువత మరింత ఎంజాయ్ చేసేందుకు నిర్వహిస్తున్నవే ఈ రేవ్ పార్టీలు.నేటి హైటెక్ యుగంలో ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిపోయింది. దీంతో ఉన్నత చదువుల కోసమో, ఉపాధి కోసమో భారత్ నుంచి విదేశాలకు వెళ్లేవారి సంఖ్య పెద్ద ఎత్తున పెరిగింది. అలాగే.. కేవలం ఎంజాయ్ చేసేందుకు విదేశాలకు, విహారయాత్రలకు వెళ్లేవారు కూడా ఉన్నారు. దీంతో పాశ్చాత్య సంస్కృతి దేశంలోకి ఎంటర్ అయ్యింది. విదేశాల్లో మరీముఖ్యంగా బ్రిటన్, అమెరికా వంటి అడ్వాన్స్‌డ్ కల్చర్ కలిగిన దేశాల్లోనే భారతీయులు ఎక్కువ. కాబట్టి అక్కడి కల్చర్‌ను వంటపట్టించుకుని స్వదేశానికి వస్తున్నవారు.. ఇక్కడివారికి ఆ పార్టీ కల్చర్‌ను కొంతపుంతలు తొక్కిస్తున్నారు. ఇలాంటి వాటిలో రేవ్ పార్టీ ఒకటి.రేవ్ పార్టీ ఏర్పాటు అంత ఆషామాషీ వ్యవహారం కాదు. సాధారణంగా సినీ, రాజకీయ ప్రముఖులు ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే మామూలు హంగామా వుండదు. కానీ రేవ్ పార్టీ అలాకాదు%ా% సినీ తారలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నా అంతా గోప్యంగా వుంటుంది. ఎందుకంటే ఈ పార్టీ జరిగే పద్ధతి అలాంటిది కాబట్టి. రేవ్ పార్టీలో బడాబాబుల పిల్లలకే ఎంట్రీ. వారిని ఆకర్షించేందుకు సినీ తారలను రంగంలోకి దింపుతారు నిర్వహకులు. అంతేకాదు.. మద్యంతో పాటు డ్రగ్స్ కూడా ఏర్పాటుచేస్తారు. కొన్ని రేవ్ పార్టీల్లో అయితే అమ్మాయిలను కూడా ఏర్పాటు చేస్తారు. ఇలా విచ్చలవిడితనానికి నిలువెత్తు రూపమే ఈ రేవ్ పార్టీలు. చెవులు పగిలే మ్యూజిక్ కు మద్యం, డ్రగ్స్ మత్తులో చిందులేయడం%ా% అశ్లీల కార్యకలాపాలకు పాల్పడుతూ ఎంజాయ్ చేయడమే ఈ పార్టీ కల్చర్. అందువల్లే యువత చాలా ఈజీగా ఈ రేవ్ పార్టీలకు అలవాటుపడుతున్నారు. నిర్వహకులు దీన్ని క్యాష్ చేసుకుంటున్నారు.

**రేవ్ పార్టీ ఎక్కడ పుట్టింది**

రేవ్ పార్టీ కల్చర్ అనేది 1950 సమయంలో ఇంగ్లాండ్‌లో మొదలయ్యింది. మెల్లమెల్లగా ఇది ప్రపంచానికి పాకింది. ఇండియాలోకి ఈ కల్చర్ కాస్త ఆలస్యంగా వచ్చినా%ా% ఇప్పుడది ప్రతిచోటికి పాకింది. గోవా వంటి టూరిస్టు ప్రాంతాల్లో తొలినాళ్లలో రేవ్ పార్టీలు జరుగుతుండేవి.. కానీ, ఇప్పుడవి ప్రతి నగరానికి చేరాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ఐటీ నగరాల్లో ఈ రేవ్ పార్టీలు ఎక్కువగా జరగడం విశేషం.

**ఎంట్రీ ఫీజు.. 50 లక్షలు**

రేవ్ పార్టీ నిర్వహణ చాలా ఖరీదైన వ్యవహారం. కాబట్టి అందులో పాల్గొనాలన్నా పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఇక.. చట్టవిరుద్ధంగా డ్రగ్స్, అమ్మాయిలు ఉంటారు%ా% సినిమా వాళ్లు కూడా పాల్గొంటారు కాబట్టి సీక్రెట్ అనేది చాలా ఇంపార్టెంట్. అందువల్లే బాగా తెలిసినవారు, డబ్బున్నవారికే ఎంట్రీ ఉంటుంది. ఇక.. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో ఒక్కక్కరికి ఎంట్రీ ఫీజుగా 50 లక్షలుగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.సిటీస్‌కి దూరంగా ఉండే ఫామ్ హౌస్‌లు, రిసార్ట్‌లలో ఈ రేవ్ పార్టీలు జరుగుతుంటాయి. పెద్ద పెద్ద శబ్దాలతో మ్యూజిక్ పెట్టినా ఎవరికీ తెలియకుండా ఉండేలా



జాగ్రత్త పడతారు. ఇక.. మద్యం, డ్రగ్స్ విచ్చలవిడిగా వినియోగిస్తుంటారు. పార్టీలో పాల్గొనే యువతీ యువతులు ఏం చేసినా అడిగేవారు ఉండరు. కొన్ని రేవ్ పార్టీల్లో అయితే శృంగార కార్యకలాపాల కోసం ప్రత్యేక గదులను కూడా కేటాయిస్తారు. ఇలా మత్తులో ఎంజాయ్ చేయడమే రేవ్ పార్టీ లక్ష్యం..

ఇలా మొదలైన పార్టీ.. ఓ రోజంతా లేకపోతే రెండుమూడు రోజులు ఎంజాయ్ చేసేలా నిర్వహిస్తుంటారు. ఒక్కసారి రేవ్ పార్టీలోకి ఎంట్రీ ఇస్తే చాలు.. బయటి ప్రపంచంతో సంబంధం ఉండదు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు ముందుగానే తీసుకుంటారు. చుట్టుపక్కల సీసీ కెమెరాలు కూడా పనిచేయవు. ఇలా ఎంత విచ్చలవిడిగా వ్యవహరించినా భయం లేదనే భరోసాను నిర్వహకులు ఇస్తారు. కాబట్టి రేవ్ పార్టీల్లో యువత రెచ్చిపోతుంటారు. రోజురోజుకు యువతలో ఇలాంటి పార్టీలపై ఆసక్తి పెరుగుతోంది. కాబట్టి బెంగళూరులో మాదిరిగా రేవ్ పార్టీలు బయటపడుతున్నాయి.

సాధారణంగా పార్టీలు జరుపుకోవడం వేరు%ా% రేవ్ పార్టీలు వేరు. మద్యంతో కూడిన పార్టీలు, రిసార్టులు, ఫామ్‌హౌస్‌లలో జరిగే పార్టీలకు పోలీసులు అనుమతి తప్పనిసరి. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పార్టీ జరిగితే ఓకే. కానీ, డ్రగ్స్, అమ్మాయిలు ఎంటర్ అయితేనే ఆ పార్టీ కాస్త చట్టవిరుద్ధంగా మారుతుంది. రేవ్ పార్టీల్లో డ్రగ్స్, అమ్మాయిలు కామన్ కాబట్టి చట్టవిరుద్ధమే. ఇలాంటి పార్టీలపై పోలీసులు దాడిచేసి నిర్వహకులను అరెస్ట్ చేస్తుంటారు. అలాగే.. పార్టీలో పాల్గొన్నవారు డ్రగ్స్ తీసుకున్నారో లేదో నిర్ణయించేందుకు టెస్టులు చేయిస్తుంటారు. ఒకవేళ డ్రగ్స్ తీసుకున్నట్లు తేలితే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. అశ్లీల కార్యకలాపాలకు కూడా రేవ్ పార్టీలు అడ్డాగా మారాయి. స్వయంగా నిర్వహకులే అమ్మాయిలను సరఫరా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగుచూసాయి. కాబట్టి ఇలాంటి రేవ్ పార్టీలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.పార్టీల పేరుతో డ్రగ్స్ తీసుకుంటూ విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న వారిపై కళ్యాణి మండిపడ్డారు. ఈ పార్టీల వల్ల ఒక్కరు తప్పుచేసినా మొత్తం ఇండస్ట్రీకి చెడ్డపేరు వస్తోందని, మన సంస్కృతి నాశనం అవుతోందని కళ్యాణి వాపోయారు. రూ.50 లక్షలు పెట్టి రేవ్ పార్టీలు చేసుకోవడం అవసరమా అని ప్రశ్నించారు. ఎంజాయ్ చేయాలనుకుంటే కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లి రావాలని సూచించారు. హేమను ఎవరూ ఇరికించలేదని, నోటి దురుసుతనమే ఆమెకు శత్రువని కళ్యాణి చెప్పారు. 'హేమక్కా ఇలా అయిపోయావేంటి.. నిన్ను చూస్తే జాలేస్తోంది. ఈ కేసు నుంచి నువ్వు తొందరగా బయటపడాలని కోరుకుంటున్నా' అంటూ కళ్యాణి వ్యాఖ్యానించారు.

# ఎడారి ఇసుకలో పాపడ్ కాల్చిన బీఎస్ఎఫ్ జవాన్!..



జైసల్మేర్: మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు డివిజనల్ కమిషనర్లు, జిల్లా కలెక్టర్లు, సబ్‌డివిజన్ అధికారులు, నీటి సరఫరా, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగుల సెలవులను రద్దు చేశారు. విద్యుత్ సంస్థల అధికారులు, ఉద్యోగుల సెలవులు కూడా రద్దు చేశారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ఉండాలని కోరారు.రాజస్థాన్‌లో మండుతున్న ఎండ వేడిమి కొనసాగుతోంది. ఎండ తీవ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎండ వేడిమి, కరెంటు కోతలతో ప్రజలకు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఇక్కడి ఎండలకు నిదర్శనంగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. బుధవారం, పాకిస్తాన్ సరిహద్దు సమీపంలోని జైసల్మేర్ జిల్లాలో ఉన్న % సరిహద్దు అవుట్‌పోస్టుల వద్ద మధ్యాహ్నం 48 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రత నమోదైంది. ఈ క్రమంలోనే సరిహద్దు భద్రతా దళం సైనికుడు వేడి ఇసుకపై పాపడ్ కాల్చడం కనిపించింది. ఇసుక చాలా వేడిగా ఉంది. అందులో ఉంచిన పాపడ్ కొన్ని సెకన్లలో ఉడికిపోయింది. అస్సాం సీఎం శర్మ ఈ వీడియోను పోస్ట్ చేసి దానికి భావోద్వేగ క్యాప్షన్ రాశారు.అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఈ వీడియోను తన అధికారిక సోషల్ మీడియాలో షేర్ చేశారు. రాజస్థాన్ ఎడారి బికనీర్ ప్రాంతంలో గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత 45 డిగ్రీల నుంచి 47 డిగ్రీల మధ్య ఉంటోంది. అక్కడే అంత ఎండలో గస్తీ కాస్తున్న బీఎస్ఎఫ్ జవాన్ ఎడారి ఇసుకలో పాపడ్ ను ఉంచాడు. 30 సెకన్ల తర్వాత తీసి చూస్తే ఆ పాపడ్ పూర్తిగా కాలి తినడానికి రెడీ అయిపోయింది. దానిని తీసి నలిపి చూపించాడు. దీనికి సంబందించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. దీంతో జవాన్లపై ప్రశంసల వర్షం కురుస్తోంది. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు. ఈ వీడియోను పోస్ట్ చేస్తూ, 'రాజస్థాన్ ఎడారిలో ఇలాంటి దారుణ పరిస్థితులు ఉన్నాయి. అటువంటి అసాధారణ పరిస్థితులలో కూడా మన జవాన్లు ఎండలో గస్తీ కాస్తున్నందునే మనం ఇంత చల్లగా ఏసీలో బ్రతుకుతున్నామని పలువురు వ్యాఖ్యానించారు. దేశం కోసం ఎండను, చలిని లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి కాపాలా కాస్తున్న జవాన్లకు ధన్యవాదాలు చెబుతున్నారు.రాజస్థాన్‌లో ఉష్ణోగ్రత 45 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలోని జుంజును జిల్లా పిలానీలో వరుసగా రెండో రోజు బుధవారం కూడా ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్‌ను దాటింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో 44 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆదేశాల మేరకు డివిజనల్ కమిషనర్లు, జిల్లా కలెక్టర్లు, సబ్‌డివిజన్ అధికారులు, నీటి సరఫరా, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగుల సెలవులను రద్దు చేశారు. విద్యుత్ సంస్థల అధికారులు, ఉద్యోగుల సెలవులు కూడా రద్దు చేశారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ఉండాలని కోరారు. ప్రభుత్వ సూచనల మేరకు అన్ని స్థానిక సంస్థలు నగరాల్లో స్ప్రేయింగ్ చేస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి

# ఏడుపాయలలో అమ్మవారికి పల్లకి సేవ





**తొలి అక్షరం/పాపన్నపేట,మే22:**ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయంలో బుధవారం పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డి, ధర్మకర్తలు భక్తులు రాజగోపురంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పల్లకిలో ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో దుర్గమ్మ నామస్మరణతో కన్నుల పండుగగా ఊరేగించారు.

## వాటితో నేలతల్లిని అలంకరించి.. బాల్యాన్ని గుర్తుచేసిన వరుణుడు..

హైదరాబాద్: మొన్నటివరకు భానుడు తన ప్రతాపం చూపించాడు. వేసవి తాపంతో ప్రజలు అల్లాడిపోయారు. మొన్నటి నుంచే వర్షాలు కురవడం మొదలైంది. ఇక తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వాతావరణం చల్లచల్లగా మారుతోంది. ఇలాంటి సమయంలోనే ప్రకృతి తన అందాలను మనుషులకు పరిచయం చేస్తుంది. అందులో ఒకటి ఆరుద్ర పురుగులు.మొన్నటివరకు భానుడు తన ప్రతాపం చూపించాడు. వేసవి తాపంతో ప్రజలు అల్లాడిపోయారు. మొన్నటి నుంచే వర్షాలు కురవడం మొదలైంది. ఇక తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వాతావరణం చల్లచల్లగా మారుతోంది. ఇలాంటి సమయంలోనే ప్రకృతి తన అందాలను మనుషులకు పరిచయం చేస్తుంది. అందులో ఒకటి ఆరుద్ర పురుగులు. ఈ పేరు చెపితే మీలో చాలా మందికి తెలియకపోవచ్చు. కానీ, మనం చదువుకునే రోజుల్లో స్కూళ్లకి వెళ్లే సమయంలో ఇలాంటి పురుగులు ఎక్కువగా కనిపించేవి. ఈ ప్రకృతిలో ఎన్నో రకాల పురుగులు మనకు కనిపిస్తాయి. అలాంటి పురుగులలో ఈ ఆరుద్ర పురుగు ఎంతో అందమైంది.. ప్రత్యేకమైనది కూడా. ఇది మన చిన్నతనంలో ప్రతి ఒక్కరికి పరిచయమే. ఎర్రని ఎరుపుతో ఒళ్లంతా ఒత్తుగా సింధూరం పూసుకున్నట్టు కనబడే మెత్తని మేను కలిగిన పురుగు 'ఆరుద్ర పురుగు'. చూస్తే ఆకారంలో చిటికెన వేలు గోరంతే ఉంటాయి. వీటిని కొన్ని ప్రాంతాల్లో 'కుంకుమ పురుగులు' అని కూడా అంటారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయాన్ని కాలాన్ని ఆరుద్ర కార్తె అంటారు. ఆరుద్ర కార్తె మొదలవగానే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఈ కార్తెలో మొక్కలపైన, తడిసిన నేలపైన ఈ పురుగులు కనబడతాయి. అందుకే ఈ పురుగులకు ఆరుద్ర పురుగులు అనే పేరు వచ్చింది. చిన్నతనములో మనందరం వీటితో చాలా ఆడుకునేవాళ్లం.. గుర్తుండే ఉంటుంది మీకు కూడా. కానీ ఇవి ప్రస్తుతం అంతరించే పరిస్థితి ఏర్పడింది. ఇవి సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే కనిపిస్తూ ఉంటాయి. వర్షాలు మొదలవుతున్న ఇలాంటి తరుణంలో తాజాగా హైదరాబాద్ నగరం పాతబస్తీలో ఈ పురుగులు కనిపించాయి. దీంతో స్థానిక ప్రజలు వీటిని నేలపై నుంచి ఏరుకుంటూ అరచేతిలో ఉంచుకుని సంబరపడ్డారు. ఇవి చూడటానికి ఎంతో అందంగా కనిపిస్తున్నాయి. దీంతో చిన్నపిల్లలు వాటిని చూస్తూ ఆడుకోవడం మొదలుపెట్టారు. ఈ పురుగుల జీవితకాలం కూడా చాలా తక్కువే. అందుకే దొరికే ఈ తక్కువ సీజన్ కాలంలోనే వాటిని చూసి మురిసిపోతారు ప్రజలు.

## ఎడిటోరియల్

# కుట్రా? ప్రమాదమా?

అమెరికా సామ్రాజ్యవాదాన్ని, ఇజ్రాయిల్ నరమేధాన్ని ఎదిరించి పోరాడుతున్న ఇరాన్‌కు నేతృత్వం వహిస్తున్న ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ కూలి మరణించడం దిగ్భ్రాంతికరం. ఆయనతోపాటు విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దొల్లాహియాన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్సు గవర్నర్, మరో ఐదుగురు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. భారీ వర్షాలు, పొగమంచు కారణంగా పర్వత శ్రేణుల్లో ప్రమాదం జరిగిందని పాశ్చాత్య మీడియా చెబుతుండగా, 'సంఘటన'గా ఇరాన్ పేర్కొంది. ప్రమాదమా? కుట్రా? అనే అంశాన్ని నిర్ధారించలేదు. సంఘటనా స్థలంలో విచారణ నిర్వహించడంతోపాటు నిజానిజాలు తేల్చడానికి సైనిక, వైమానిక నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. అధ్యక్షుడి హెలికాప్టర్‌తోపాటు వెళ్లిన మరో రెండు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోగా, ఈ హెలికాప్టర్ ఒక్కటే కూలిపోయిన నేపథ్యంలో కుట్రకోణం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అత్యాధునిక ఆయుధాలతోపాటు సంపదతో అగ్రరాజ్యంగా ఉన్న అమెరికా 'దుష్ట రాజ్యం' అంటూ ఇరాన్‌పై ఆంక్షలు విధించినా.. అద రకుండా, బెదరకుండా సామ్రాజ్యవాదంపై అలుపెరగని పోరాటం చేస్తోంది. వేల సంవత్సరాల చరిత్ర, భారత్‌సహా అనేక ప్రాచీన దేశాలతో వ్యాపార సంబంధాలు ఉన్న ఇరాన్ నాలుగున్నర దశాబ్దాల క్రితం రాజరికానికి ముగింపు పలికింది. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి అధ్యక్ష పదవికి, పార్లమెంటుకు ఎన్నికలు జరిగే ఈ దేశంలో షియా చట్టాల ఆధారంగా పాలన సాగుతుంది. మధ్య ప్రాచ్యంలో పట్టు సాధించి, అపార చమురు నిక్షేపాలపై పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తున్న అమెరికాకు ప్రధాన అడ్డంకిగా ఇరాన్ ఉంది. 2021 ఆగస్టులో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రైసీ మతపరంగా సాంప్రదాయ వాది అయినా సామ్రాజ్యవాద వ్యతిరేకి. చైనా, రష్యాలతో సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లి, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను ఐక్యం చేసేందుకు ప్రయత్నించారు. నూతన టెక్నాలజీని, మందులు, వైద్య పరికరాలను, విమానాలు, హెలికాప్టర్ల విడిభాగాలు సైతం రాకుండా యుఎస్ అడ్డుకుంటోంది. ఆదివారం కూలిన అధ్యక్షుడి బెల్ 212 హెలికాప్టర్ 1979కి ముందు ఇరాన్ చివరి రాజు షా మహ్మద్ రెజా పహ్లవీ హయాంలో సమకూర్చుకున్నది. ఇది కూలిన సంఘటనకు నేరస్తుల్లో అమెరికా ఒకటని ఇరాన్ విదేశాంగశాఖ మాజీ మంత్రి జావెద్ జరీఫ్ తేల్చిచెప్పారు. ఆంక్షల వల్ల, తలెత్తిన నిర్వహణా లోపాల కారణంగా 1979 నుంచి ఇరాన్‌లో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రముఖులు సహా దాదాపు రెండు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక దేశాల అధినేతలను హత్య చేసిన చరిత్ర ఉన్న అమెరికా నిఘా సంస్థ సిఐఎది. ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొసాద్ పలువురు ఇరాన్ కీలక అధికారులను, నేతలను ఇటీవలి సంవత్సరాల్లో హత్య చేసింది. ఇరాన్ అణు శాస్త్రవేత్తలు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) కమాండర్ కాసెం సోలిమని హత్య తదితర అనేక దుశ్చర్యలకు ఇవి పాల్పడ్డాయి. సిరియాలోని ఇరాన్ దౌత్య కార్యాలయంపై క్షిపణి దాడి చేసి జనరల్ మహ్మద్ జాహెదీసహా ఏడుగురు సీనియర్ ఐఆర్‌జిసి కమాండర్లను హత్య చేసింది. దీనికి ప్రతిస్పందనగా%ొ% అనేక దశాబ్దాల తరువాత ఇజ్రాయిల్‌తో నేరుగా తలపడింది రైసీ నాయకత్వంలోనే. అగ్రరాజ్యాలపై ఒత్తిడి తెచ్చేందుకు, ఇజ్రాయిల్‌కు కళ్లెం వేసేందుకు హమాస్, హౌతీ, హిజ్బుల్లా తదితర సంస్థలకు ఆర్థిక, ఆయుధ చేయూతనందిస్తోంది. రైసీ, అబ్దొల్లాహియాన్ మరణించడం దేశీయంగానూ, అంతర్జాతీయంగానూ ఇరాన్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం దేశ తొలి ఉపాధ్యక్షుడిగా ఉన్న మహమ్మద్ మొఖ్బర్ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అక్కడి రాజ్యాంగం ప్రకారం 50 రోజుల్లో అధ్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇజ్రాయిల్ నరమేధానికి ప్రత్యక్షంగా సహకరిస్తూ వేల మందిని బలిగొంటున్న అమెరికా ఈ వ్యక్తి చేతులు రక్తంతో తడిశాయని సంతాప సందేశంలో పేర్కొనడం విడ్డూరం. మోడీ హయాంలో అమెరికా అడుగులకు మడుగులొత్తుతూ.. ఇజ్రాయిల్‌కు వంత పాడుతున్నా ఇరాన్ మనకు మిత్రదేశంగానే కొనసాగుతోంది.

# వైద్యమూ వాణిజ్యమూ



వైద్య సేవల్ని వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి తీసుకువచ్చిన 1995 సంవత్సరపు తీర్పుపై పునరాలోచించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడడం ఒక మంచి పరిణామం. ఇప్పటికే న్యాయ సేవల్ని ఈ చట్టం పరిధి నుండి మినహాయిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. వైద్యం, వ్యాపార గుణాన్ని సంతరించుకోవడం నేటి నిజం. అలాగని ఆ పవిత్ర వృత్తిని పూర్తిగా వ్యాపారంగా లెక్క కట్టడం తప్పు. అలా చెయ్యడం వల్ల అంతిమంగా ప్రజలకు జరిగే నష్టమే ఎక్కువ. వైద్యుడికీ, రోగికీ ఉన్న సంబంధం, ఉండాల్సిన సంబంధం అమ్మకందారుకీ, కొనుగోలుదారుకీ ఉన్న సంబంధం కాదు. దాన్ని కేవలం లాభనష్టాల కోణంలో నిర్వచించలేం. అది నమ్మకంతో, గౌరవంతో ముడిపడి ఉంటుంది. వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి వైద్య సేవల్ని తీసుకురావడం వల్ల ఆ సేవలు ఖరీదుగా మారాయి.

తన విజ్ఞానం, నైపుణ్యం స్వేచ్ఛగా వాడి, రోగ నిర్ధారణ, చికిత్స అందించాల్సిన వైద్యుడు, కొంత భయంతో రక్షణాత్మక వైఖరి తీసుకోవడం వల్ల అవసరానికి మించి వైద్య పరీక్షలు చేయించాల్సి వస్తుంది. సత్వర వైద్యం సరియైనది అనుకున్నది అందించడం కన్నా, తన వాదనకు మద్దతుగా మరిన్ని సాక్ష్యాలకై వెదుకులాడవలసి వస్తున్నది. ఉదాహరణకు వైరల్ జ్వరాల సీజన్‌లో ఒక రోగికి వచ్చిన జ్వరం వైరల్ జ్వరమే అని తన అనుభవం, జ్ఞానం, డయాగ్నొస్టిక్ నైపుణ్యం చెప్తున్నా, దాని నిరూపణకై ఎక్కువ టెస్టులు రాయాల్సిన అగత్యం ఏర్పడుతుంది. రోగి ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఇది ఒక కోణం. ఇంకో కోణం ఏమిటంటే రోగనిదానం పూర్తిగా వైద్యుని చేతిలో ఉండదు. ఎంత ఉత్తమ సేవలందించినా కొన్ని వేళల తన చెయ్యి దాటే పరిస్థితి. అలాంటి స్థితిలో తాను మళ్ళీ ఎలాంటి ఉదాసీనత చూపలేదని నిరూపించుకోవాల్సి రావడం వైద్యునికి మరో పెద్ద సవాల్. ఇవన్నీ నాకెందుకు అనుకుని వైద్యుడు 'చికిత్స అందించడం నా వల్ల కాదు, మరో చోటికి తీసుకుపొండి' అంటూ తిరస్కరించవచ్చు. ఆ విధంగా కూడా సమయానికి వైద్యం అందక రోగికి నష్టమే. ఎలాగూ వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించని రీతిలో చట్టాలున్నాయి. వాటిని వినియోగించుకోవచ్చు. వాటితో పాటు వైద్య సేవల్ని వినియోగ దారుల సేవలుగా భావిస్తే వైద్యులపై, సమాజంపై అదనపు భారం. న్యాయ సేవల లాగానే వైద్య సేవల్ని కూడా ఈ చట్టం నుండి మినహాయించడం మంచిది. దీనితో బాటు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆసుపత్రులపై దాడుల్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. నివారించాలి.

జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలి. మరోవైపు వైద్యులు కూడా వైద్యం వాణిజ్య రూపం సంతరించుకోకుండా తమ శక్తి మేరకు కృషి చెయ్యాలి. రోగిని కేసులా, కస్టమర్లా కాకుండా మిత్రునిలా చూడాలి. రోగ నిదానం, చికిత్స, అవకాశాలు అన్నీ సహానుభూతితో అతనితో చర్చించాలి. పరస్పర నమ్మకమే ఆరోగ్య సేవలకు పునాది. సమాజానికి ఆరోగ్యకరం.

# సరుకుల దిగుమతులు- ప్రజలపై భారాలు




దేశ ఆర్థిక వ్యవస్థ బలాన్ని అంచనా వేయడంలో సరుకుల ఎగుమతులు, దిగుమతులకు చాలా ప్రాధాన్యత వుంటుంది. ఎగుమతులు ఎక్కువగా వుంటే విదేశీ డబ్బు నిల్వలు పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా వుంటుంది. అందుకు విరుద్ధంగా వుంటే విదేశీ కరెన్సీ కొరత ఏర్పడి, తద్వారా మన దేశ రూపాయి విలువ తగ్గి, సరుకుల ధరలు భారీగా పెరిగి ప్రజలపై అదనపు భారాలు పెరుగుతాయి. ఈ పరిస్థితి నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి పాలకులు మతం, దేశభక్తి, ఉగ్రవాదం లాంటి వాటి గురించి చర్చ లేవదీస్తారు. నేడు దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి మతం, చొరబాటుదార్లు, మంగళసూత్రాలు, శ్రీరాముడు అంటుంటే ప్రజలు మాత్రం సరుకుల ధరలు, నిరుద్యోగం, పేదరికం అంటున్నారు. అందుకే ఎన్నికలు జరుగుతున్న ప్రతి దశలో మోడీ మాటలు మారుస్తూ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారు.

ఏప్రిల్‌లో ఎగుమతులు 1.07 శాతం మాత్రమే పెరిగితే, దిగుమతులు మాత్రం 10.25 శాతం పెరిగాయి. దీనివల్ల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ లోటును భర్తీ చేయడానికి విదేశాలు, లేదా ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి అప్పులు చేయాల్సి వస్తుంది. ఆ సంస్థలు విధించే షరతులను పాలకులు అంగీకరించి దేశ ప్రజలను బలి పెడుతున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు కోత కోయడం, ఉపాధి అవకాశాలను తగ్గించడం, ధరలను పెంచడం లాంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థను మరింతగా దిగజారుస్తాయి. ఈ విషవలయం నుండి బయటపడాలంటే స్వదేశీ ఉత్పత్తులు పెరగాలి. ఎగుమతులూ పెరగాలి.

అందుకు సరైన ప్రణాళిక మోడీ ప్రభుత్వానికి లేదు.గత సంవత్సరం ఏప్రిల్ నెలలో మన దేశం నుండి విదేశాలకు 34.62 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు ఎగుమతి కాగా, 49.06 బి.డాలర్ల విలువైన దిగుమతులు జరిగాయి. ఈ సంవత్సరం అదే ఏప్రిల్ నెలలో 34.99 బిలయన్ డాలర్ల ఎగుమతులు కాగా, 54.09 బిలియన్ డాలర్ల సరుకులు దిగుమతి అయ్యాయి. మనం విదేశాల నుండి దిగుమతి చేసుకున్న సరుకులకు అమెరికన్ డాలర్లలో లేదా ఇతర దేశాల కరెన్సీలో చెల్లింపులు చేయాలి.

ఆ డబ్బు మన దగ్గర వుండాలంటే ఎగుమతులు పెరగాలి. కానీ దిగుమతులు పెరిగినంతగా ఎగుమతులు పెరగకపోతే విదేశీ మారక ద్రవ్య లోటు ఏర్పడుతుంది.

నేడు దేశంలో అమలవుతున్న వినాశకర ప్రపంచీకరణ విధానాలకు మూలం ఈ లోటే. సరళీకరణ విధానాలు అమలు చేస్తే దేశంలో విదేశీ కరెన్సీ కుప్పలు కుప్పలుగా వచ్చి చేరుతుందని చెప్పిన పండితులు, పాలకులు నేడు మౌనంగా వున్నారు. దిగుమతులు పెరగడం వల్ల గత సంవత్సరం వాణిజ్య లోటు 14.44 బిలియన్ డాలర్లు వుంటే, ఈ సంవత్సరం 19.1 బిలియన్ డాలర్లు అంటే 32.3 శాతం లోటు ఏర్పడినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దిగుమతుల్లో అత్యంత ఖరీదైన బంగారం దిగుమతులది అగ్ర స్థానం. గత సంవత్సరం 1.01 నుండి 3.11 బిలియన్ డాలర్లకు బంగారం దిగుమతులు పెరిగాయి. దేశంలో పెరుగుతున్న సంపన్నులు, నయా ధనిక వర్గాలు తమ ఆభరణాలకు చేస్తున్న ఖర్చు పెరిగిపోతుందని అందువల్ల విదేశాల నుండి బంగారం దిగుమతులు పెరిగిపోతున్నాయని ఈ ధోరణిని నివారించకపోతే దేశం మరింతగా అప్పుల్లో కూరుకు పోతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నా మోడీ ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు.

బంగారంతో పాటు చమురు దిగుమతులు పెరుగుతున్నాయి. అలాగే మరో 14 రకాల సరుకుల దిగుమతులు ఈ ఏప్రిల్ నెలలో పెరిగాయి. పప్పులు 172.3 శాతం, పండ్లు, కూరగాయలు 27.7 శాతం, మందులు, ఔషధాలు 18.4 శాతం, ఎలక్ట్రానిక్ పరికరాలు 10 శాతం పెరి గాయి. మరోవైపు మన దేశం నుండి విదేశాలకు ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్ వస్తువులు 3.2 శాతం, తోలు 7.2 శాతం, నూలు 7.2 శాతం, బియ్యం 4.8 శాతం, పండ్లు, కూరగాయలు 6.8 శాతం తగ్గాయి. సముద్ర ఉత్పత్తులు గణనీయంగా 13 శాతం తగ్గాయి.

మోడీ ఎంతో ఆర్భాటంగా ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలు గడప దాటలేదని దీనివల్ల స్పష్టంగా అర్థమవుతుంది. మన రూపాయి విలువ ఇప్పటికే బలహీనపడింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఒక డాలర్‌కు 84 రూపాయల స్థాయికి త్వరలో చేరుకుంటుంది. దీనివల్ల విదేశీ అప్పులు పెరగడంతో పాటు, దేశంలో సరుకుల ధరలు ఆకాశాన్నంటుతాయి.రోజురోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు హద్దు అదుపు లేకుండా ఆకాశాన్నంటుతున్నాయి.

ఒక్క శాతం ఆహార సరుకుల ధరలు పెరిగితే ప్రపంచంలో కోటి మంది దుర్భర దారిద్ర్యంలోకి నెట్టబడతారని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చెప్పాడు. కాయగూరలు, పప్పుల ధరలు 45 శాతం పైగా పెరిగాయి. కందిపప్పు, మినప్పప్పు, వేరుశనగ, వంటనూనె ధరలు ఒక్క నెలలోనే 22 శాతం పెరిగాయి. కూరగాయలు, పప్పులు, తృణధాన్యాల వంటి కీలకమైన సరుకుల ధరల పెరుగుదల వల్ల మన దేశ రిటైల్ ద్రవ్యోల్బణం గత జులైలో గత 15 నెలల గరిష్ట స్థాయికి 7.44 శాతానికి చేరుకుంది. ఈ లెక్కన దేశంలో ఎన్ని కోట్ల మంది దుర్భర దారిద్ర్యంలోకి నెట్టబడతారో ఊహించడానికే భయంకరంగా వుంటుంది. ఉల్లిపాయలు, టమోటాలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు దివాళా తీస్తుంటే, పెరిగిన ధరల భారాన్ని మోయలేక వినియోగదారులు కునారిల్లుతున్నారు.

ద్రవ్యోల్బణం కారణంగా మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు నిత్యావసర వస్తువుల ధరలు దాదాపు 300 శాతం వరకు పెరిగాయి. డీజల్‌పై 512 శాతం, పెట్రోలుపై 194 శాతం ఎక్సైజ్ పన్ను పెంచారు. వంటగ్యాస్ 185 శాతం పెరిగింది. వీటివల్ల అన్ని రకాల సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఏనాడూ పెరిగే పరిస్థితి వుండదు. దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది. ఇది రెండు సమస్యలకు కారణం అవుతుంది. ఒకవైపు ప్రజల కొనుగోలు తగ్గి, ఉత్పత్తి తగ్గిపోతుంది. మార్కెట్‌లో ఉన్న సరుకులు కూడా అమ్ముడుపోని పరిస్థితి ఏర్పడుతుంది.

ఉత్పత్తి తగ్గడంతో కార్మికులను పని నుండి తొలగిస్తారు. అది ఉపాధి కోల్పోవడానికి కారణమవుతుంది. నిరుద్యోగ సమస్యను మరింత పెంచుతుంది. అందుకే దేశంలో గత 40 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ రేటు పెరిగిపోయింది. ఉత్పత్తి రంగంలో కార్మికుల భాగస్వామ్యం 42.9 నుండి 39.8 శాతానికి పడిపోయింది. 2020లో 41.1 కోట్లుగా ఉన్న ఉద్యోగుల సంఖ్య 2023లో 40.9 కోట్లకు తగ్గింది.

ప్రతి సంవత్సరం రెండు కోట్ల కొత్త ఉద్యోగాలు రావడం కాదు, ఉన్న ఉద్యోగాలే కోటికి పైగా తగ్గాయి. మరోవైపు సరిపడా ఆదాయం లేకపోవడంతో పెరిగిన సరుకులను కొనలేక అర్థాకలితో, పోషకాలు లేని ఆహారంతో కడుపులు నింపుకోవాల్సి వస్తుంది. పౌష్టికాహార లోపం తద్వారా రోగాలు, రొప్పులు ప్రజలను ముట్టడిస్తున్నాయి. ఇదంతా ఒక విష వలయం. 6 నుండి 23 సంవత్సరాల లోపు వయసున్న పిల్లల్లో కేవలం 10 శాతానికి మాత్రమే తగినన్ని పోషక విలువలు కలిగిన ఆహారం లభిస్తుందని కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చెబుతోంది.

5 సంవత్సరాల లోపు పిల్లల్లో 35.8 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు. ప్రపంచ ఆకలి సూచీ-2022 ప్రకారం మన దేశ ర్యాంకు గతంలో వున్న 107 నుండి 121కి దిగజారింది. 22 కోట్ల మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటుంటే, 62 కోట్ల మందికి సరైన ఆహారం అందడంలేదు.

గతంలో ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా స్వదేశీ జాగరణ్ మంచ్ అనే సంస్థ దేశీయ వస్తువులను వాడి దేశభక్తిని చాటండని ప్రచారం చేసేది. ఈ ప్రచారం వెనుక వారి అసలు ఎజెండా వేరే అయినప్పటికీ స్వదేశీ వస్తువుల గురించి చెప్పేవారు. మోడీ పాలనలో ఈ సంస్థ అడ్రసే లేకుండా పోయింది. దేశీయ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను దివాళా తీయించి విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సరుకులను మార్కెట్ల నిండా ముంచివేయడం నేటి బిజెపి విధానంగా మారింది. దేశంలో అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయ రంగం పరిస్థితి దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారింది. పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు గిట్టుబాటు ధరలు అందకపో వడంతో మోడీ దశాబ్దాల పాలనలో 15 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఈ దుర్భర పరిస్థితుల నుండి రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవసాయాన్ని అమలు చేసేందుకు చట్టాలను మారుస్తున్నారు. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులు పెరగకుండా దేశాభివృద్ధి జరగదు. పాలకుల మాటల గారడీల వల్ల కొంత కాలం ఓట్లు రాలతాయేమో కానీ ప్రజల జీవితాలను మార్చవు.